ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం | 8 | మే | 2025 | పేజీలు: 5



## నూతన జిల్లా న్యాయమూర్తి శ్రీవాణిని కలిసిన కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 7 (ప్రజా జ్యోతి) నిర్మల్ జిల్లా కేంద్రంలోని కోర్టు కార్యాలయంలో బుధవారం సాయంత్రం నూతన జిల్లా న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఎస్. శ్రీవాణి ని, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌ను జడ్జి సాదరంగా ఆహ్వానించారు. పూల మొక్కను అందించి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణిలో అవినీతి దందాలపై ఉక్కుపాదం

**మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్, ఏసీబీ కి అందించండి**

**సమాచారం ఇచ్చిన వారికి పూర్తి రక్షణ, వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం**

**ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషకం**

**సింగరేణి ఉద్యోగులకు యాజమాన్యం పిలుపు**



**రామకృష్ణాపూర్, మే07 (ప్రజాజ్యోతి):** శ్రమకు మారుపేరుగా నిలుస్తూ, దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తులను ఇప్పటికే ఏరివేయడం జరిగిందని, ఇంకా ఇటువంటి అవినీతి దందాలు నడిపే వారికి సంబంధించిన, వెనక ఉండి నడిపిస్తున్న వారి సమాచారం తెలియజేస్తే వారిని కూడా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సింగరేణి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. మెడికల్ బోర్డు ప్రక్రియలో అన్ ఫిట్ చేయిస్తామని, బదిలీలు జరిపిస్తామని, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని, డిప్యూటేషన్లు, ఇంటర్నల్, ఎక్స్ టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని మంగళవారం (మే 06, 2025) అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది. అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షించబోదని, కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. అవినీతి చర్యలకు పాల్పడే వారిని, వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం హెచ్చరించింది. అవినీతికి బలైన బాధితులు, దీనిపై సమాచారం ఉన్న ఏ ఇతర కార్మికులైన మరియు ఇతరులైన ..మిగతా 2లో



## పార్టీ పదవుల కోసం దరఖాస్తులు పెట్టుకోండి

**కాంగ్రెస్ శ్రేణులకు పరిశీలకులు తాహెర్ బిన్ హందన్ సూచన**

**ఆదిలాబాద్, బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి చిట్ల సత్యనారాయణ తో కలి సి హాజరు**

**పార్టీకోసం కష్టపడేవారికే పద వులు వరిస్తాయి**

**పార్టీ బలోపేతమే అందరి ల క్ష్యం కావాలి**

**అందుకోసం కలిసికట్టుగా పని చేయాలి**

**నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం**

**ఆదిలాబాద్ బ్యూరో మే 7, (ప్రజా జ్యోతి)** పార్టీ కోసం కష్ట పడేవారికి పదవులు వెతుక్కుంటూ వ స్తాయని, జెండా మోసిన కా ర్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, పార్టీ పరిశీలకులు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ అన్నారు. ఆదిలాబాద్ పట్ట ణంలోని తరగింణి ఫంక్షన్ హాల్ లో, బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం ఇచ్చోడ అభినందన్ పంక్షన్ హాల్ లో ఇంచార్జి కంది జరిగిన అసెంబ్లీ నియోజక వర్గా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థా యి సమావేశంలో ఆయన మరో పరిశీలకులు ..మిగతా 2లో

# భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా భూ సమస్యలకు పరిష్కారం

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మే 7, (ప్రజా జ్యోతి)** భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం ద్వారా సామా న్య ప్రజలకు భూ సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం భోరజ్ మండలం గ ణేష్ పూర్ శివారులోని ఇంది రమ్మ ఇళ్ల లబ్దిదారుల జాబితా ను పరిశీలించారు. అనంతరం బాలాపూర్ లో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యు సదస్సుల ను సందర్శించారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అమ లులో జిల్లాలోని భోరజ్ మండ లం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కాగా ఈ నెల 5 వ తేది నుండి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు లలో భాగంగా బుదవారం బా లాపూర్ రెవెన్యు సదస్సును క లెక్టర్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్ర తిష్టాత్మకంగా చేపట్టిన నూతన భూ భారతి రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య రైతులకు, ప్రజలకు వేగంగా ఉచిత సేవ లు అందించడం జరుగుతుం దని, జిల్లాలో భూ భారతి నూ తన చట్టం గ్రామసభలు దర ఖాస్తుల స్వీకరణ లో పైలెట్ ప్రాజెక్టుగా మండలం ఎంపిక అయినందున ప్రభుత్వ ఆదే శాల ప్రకారం రెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహించడం జ రుగుతుందని, రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి ఆన్ లైన్ నమోదు చేసి వారికి సం బంధించిన వివరాలను సం బంధిత అధికారులకు పంపి క్షేత్రస్థాయిలో సమస్యలను ప రిష్కరించడం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు సాగుతున్నామని, ఈ అవకా శాన్ని రైతులు అధిక సంఖ్యలో హాజరై తమ దరఖా స్తులను సమర్పించడం ..మిగతా 2లో





## సింగరేణిలో అవినీతి దందాలపై

# ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి...

సరే సింగరేణి విజిలెన్స్ శాఖకు తెలియజేయవచ్చని, ఫిర్యాదుదారుల పేర్లను గోప్యంగా ఉంచడమే కాక వారికి సంస్థ పూర్తి రక్షణ కల్పిస్తుందని యాజమాన్యం పేర్కొంది. అలాగే సింగరేణి సంస్థ లో వివిధ పనులు చేయిస్తామని పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారి వివరాలు, ఆధారాలు ఇచ్చిన వారికి రూ.10 వేల పారితోషకం కూడా ఇవ్వనున్నట్లు పునరుద్ఘాటించింది. అదే సమయంలో సింగరేణి కార్మికులు తప్పుడు వ్యక్తుల సోపతి పట్టి వక్రమార్గాల్లో పయనించి ఉద్యోగ జీవితాన్ని పాడుచేసుకోవద్దని, ప్రలోభ పెట్టే వారిని దగ్గరకు రానియొద్దని హితవు పలికింది. ఏరియాల్లో, గనుల్లో, డిపార్ట్ మెంట్ ల్లో సింగరేణి ఉద్యోగులు అధికారులు, బయట వ్యక్తులు ఎవరైనా లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు ఏసీబీకి అందించి పట్టించాలని యాజమాన్యం సూచించింది. అవినీతిని, అక్రమాలను కూకటివేళ్లతో పెకిలించడానికి, సదరు వ్యక్తులను కటకటాల వెనక్కి నెట్టడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని, సంస్థ పట్ల బాధ్యత గల కార్మికులు ఇందుకు సహకరించాలని, సమాచారం అందించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా, ఏ హోదాలో ఉన్న వదిలిపెట్టేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది. గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తుచేసింది. చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది. ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది.సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నెంబర్ 94911 44104 కు గాని విజిలెన్స్ శాఖ మెయిల్ ఐడి vig@sc-clmines.comకు సమాచారం ఇవ్వాలని సూచించింది.




## ఖానాపూర్ వాసి స్పందనకు సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రియల్ హీరో జీ తెలుగు టివి అవార్డు

**ఖానాపూర్ మే 7( ప్రజా జ్యోతి)** తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ జీ తెలుగు అవార్డులో బెస్ట్ యాంకర్ న్యూస్ రీడర్గా నిర్మల్ జిల్లా ఖానాపూర్ కు చెందిన నల్లూరి(గువ్వి) స్పందన కు ఇటీవల జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు 2025 జీ తెలుగు అవార్డుల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన స్పందనకు ఈ అవార్డు దక్కడం పట్ల నిర్మల్ జిల్లాతో పాటు ఖానాపూర్ పట్టణవాసులు సంతోషం వ్యక్తం చేశారు కార్యక్రమంలో జీ తెలుగు అధినేతలతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ పోలీస్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు అవార్డు పొందడం ఆనందంగా ఉందని రియల్ హీరోస్ ప్రోగ్రాం పోలీస్ యాజమాన్యానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీ తెలుగు యాజమాన్యానికి స్పందన కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీ పదవుల కోసం దరఖాస్తులు పెట్టుకోండి

మొదటి పేజీ తరువాయి...



టీపీసీసీ ప్రధా న కార్యదర్శి చిట్ల సత్యనారా యణ తో కలిసి ముఖ్య అతి థిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఎంతో చరిత్ర కలి గి, దేశానికి స్వాతంత్ర్యం తె చ్చిన పార్టీ అని తాహెర్ బిన్ హందన్ తెలిపారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకురావాలనే ఉద్దేశంతో గ్రా మ, మండల, బ్లాక్, పట్టణ, జి ల్లా అధ్యక్ష పదవులను భర్తీ చే సేందుకు ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్న ట్టు తెలిపారు. పార్టీలో ఉం టూ పార్టీకోసం కష్టపడే నాయ కులు దరఖాస్తు చేసుకోవచ్చు న్నారు. ప్రతీ పదవికి ఐదు చొ ప్పున అప్లికేషన్ లు స్వీకరించి అధిష్టానానం పరిశీలనకు పం పుతామన్నారు. అనంతరం అధిష్టానం నిర్ణయం మేరకు ప దవుల ఎంపిక ప్రక్రియ కొన సా గుతుందన్నారు.దరఖాస్తుతో పాటు ప్రతీ నాయకుడు మూ డు ఫోటోలు,ఓటర్ ఐడీ కార్డ్ , ఆధార్ జిరాక్స్ జిరాక్స్ తో పా టు పూర్తి బయోడేటాను సమ ర్పించాలని కోరారు. నాయ కులు పదవులు కోసం కాకుం డా పనిలో పోటీ పడాలని పా ర్టీకోసం పని చేయాలని, అప్పు డు మంచి కార్యకర్తగా గుర్తింపు వస్తుందన్నారు.పార్టీ ఆదేశాను సారం పని చేయాలని, పార్టీ సి ద్ధాంతాలకు భిన్నంగా కార్యకర్త ల ప్రవర్తన ఉంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించా రు. పార్టీ విషయంలో ఒకరు ఎ క్కువ ఒకరు తక్కువ కాదని, పార్టీకి అందరూ సమానమే అని అన్నారు. పార్టీ పటిష్టతే అందరి లక్ష్యంగా ఉండాలని అన్నారు.ఎవరి మనసులో ఏ దైనా కల్మషముంటే వెంటనే దా న్ని తొలగించుకోవాలన్నారు. అంతా ఒకటై పార్టీ బలపేతం పై దృష్టి సారించాలని పిలుపు నిచ్చారు. తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అటు కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడం లక్ష్యంగా ప్రతీ కాంగ్రెస్ నాయకుడు, కా ర్యకర్త సైనికులవలే పని చేయా లని సూచించారు.అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పరి శీలకులు చిట్ల సత్యనారాయ ణ మాట్లాడుతూ పార్టీ ప్రక్షాళ న కోసమే విస్తృతస్థాయి స మావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పెద్ద ల ఆదేశానుసారం జిల్లాలో పా ర్టీని తిరిగి పటిష్ట స్థితికి చేర్చేం దుకు ఈ కార్యక్రమానికి వచ్చి నట్టు ఆయన తెలిపారు. రాను న్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు కా ర్యకర్త పని చేయాలని పిలుపు నిచ్చారు .గాంధీ భవన్ లో జరి గిన మీటింగ్ లో అధిష్టానంసూ చనల ప్రకారం పార్టీ పునర్ వై భవం కోసం పార్టీ ప్రక్షాళన చే పడుతుందన్నారు. ఇందు కో సం ప్రతి జిల్లాకు ఇద్దరు పరిశీ లకులను పార్టీ అధిష్టానం పం పినట్టు ఆయన తెలిపారు. అం దులో భాగంగానే ఆదిలాబాద్, బోథ్ అసెంబ్లీ నియోజక వర్గాల లో అధ్యక్ష పదవుల భర్తీ పై దృష్టి పెట్టినట్టు వివరించారు. తాము ఎంపిక చేసేవారం కాద ని కేవలం పరిశీలకులం మాత్ర మే అని అన్నారు. ఇక్కడి దర ఖాస్తులను స్వీకరించి అధిష్టా నం పరిశీలనకు చేర వేస్తామ న్నారు. బూత్ స్థాయి నుండి పార్టీ బలో పేతం కావాలంటే ముందుగా అధక్షపదవుల ఎం పిక చేయాల్సి ఉందన్నారు. అందుకే అర్హుల నుండి దర ఖాస్తులు కోరుతున్నట్టు తెలి పారు. పార్టీ కష్టపడి పని చేసే వారిని వదులుకోదని అలాంటి నాయకులుగా ప్రతి ఒక్కరు ఎదగాలన్నారు. కన్నతల్లి లాం టి కాంగ్రెస్ పార్టీని కాపాడు కుం టూ పార్టీ పటిష్టతకు కలిసి క ట్టుగా పని చేయాలని సూచిం చారు. సన్నబియ్యం , 500లకే గ్యాస్ సిలిండర్ , రెండువందల యూనిట్ల వరకు ఉచిత వి ద్యుత్, మహిళలకు ఫ్రీ బస్ లాంటి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షే మ పథకాలను ప్రజల్లోకి తీసు కెళ్లాలన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ లో సభకు అధ్య క్షత వహించిన అసెంబ్లీ ఇంచా ర్జి కంది శ్రీనివాస రెడ్డి మాట్లా డుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటు పడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నా రు. గతంలో చేసిన తప్పులను సరిదిద్దుంటూ పార్టీ బలోపేతం కోసం కలిసికట్టుగా పని చేస్తా మన్నారు. తెలంగాణ ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో ప్ర జల్లోకి తీసుకు పోతున్నామ న్నారు. మండల గ్రామ బూత్ స్థాయిలో నాయకులు కార్య క ర్తలను కలుపుకొని పార్టీని బ లోపేతం చేస్తామన్నారు. వచ్చే ఎన్నికలేవైనా కాంగ్రెస్ పార్టీ వి జయ ఢంకా మోగించేలా అం తా కలిసి కష్ట పడుదామని ఆ యన శ్రేణులకు పిలుపు నిచ్చా రు. పదవులు ఎవరికి వచ్చినా అందరి లక్ష్యం పార్టీ పటిష్టతే కావాలని, అందుకోసం అంద రం ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడు దామన్నారు. పార్టీకోసం కష్టప డుతున్న ఎంతో మంది సీని యర్లను ఆదర్శంగా తీసుకుని ప్రతీఒక్కరం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆది లాబాద్ అసెంబ్లీ నియోజక వర్గంలో గతంలో ఎన్నడూ లే నంతగా పార్టీని బలోపేతం చే సేందకు తన శాయశక్తులా కృ షి చేస్తానని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అ డ్డి భోజా రెడ్డి, ఏఐసీసీ సభ్యు లు నరేష్ జాదవ్, డీసీసీ వ ర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధ ర్, పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, ఐఎన్టియూసి జిల్లా అ ధ్యక్షులు మునిగేల నర్సింగ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్య దర్శి రంగినేని శాంతన్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షు లు సాయి చరణ్ గౌడ్, ఉప అ ధ్యక్షులు అర్ఫత్ ఖాన్,తాజా మాజీ మావల ఎంపీపీ దర్శనా ల ఏవన్,కాంగ్రెస్ పార్టీ బేలా మండల అధ్యక్షులు ఫైజల్లా ఖాన్, బేలా మండల బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షులు సంజయ్ గుం డావార్, యూత్ కాంగ్రెస్ అసెం బ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూ పేష్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిల ర్లు కలాల శ్రీనివాస్, షేక్ ఇమ్రా న్, జాఫర్ అహ్మద్, తాజా మా జీ కో ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్,నాయకులు కందుల సుకేందర్,రాజా లింగన్న, మ హిళా నాయకురాలు శ్రీలేఖ ఆదివాసీ, లత, ఉయిక ఇంది రా తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతినే దైవంగా పాటించే భావే మహినా (మాసం) ఆదివాసులకు పవిత్రమైనది





## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్వెల్లడి

ఖానాపూర్ మే 7( ప్రజా జ్యోతి ) ప్రకృతిని దైవంగా భావించి ఆదివాసులు అత్యంత భక్తి శ్రద్ధలతో భావే మహినా (మాసం)ను నిర్వహించడం తరతరాలుగా వస్తున్న ఆచారమని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండలం కల్లూరుగూడ గ్రామంలో భావే మహినా (మాసం) సందర్భంగా ఆష్టెకర్ ఆత్రం వారి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆదివాసీలకు పుస్ మహిన(పుష్యమాసం), భావే మహిన(మాసం) చాలా పవిత్రమైనవని తెలిపారు. ఇతరుల కంటే భిన్నంగా ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు ఉంటాయని, ప్రకృతినే దైవంగా భావించి పూజలు నిర్వహించడం తరతరాలుగా వస్తున్న ఆచారమని అన్నారు.ప్రతి ఒక్కరు సంస్కృతి - సంప్రదాయాలను కాపాడుతూనే, భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆష్టెకర్ ఆత్రం పరివార్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు తరతరాల సాంప్రదాయాన్ని కాపాడినప్పుడే మానవాళి జీవనం మనుగడ సాగుతుందని శేఖర్ పత్రం పరివార్ వివరించారు ఘనంగా సాంప్రదాయ సిద్ధంగా కార్యక్రమంలో గ్రామస్తులు ఒకడిగా కలివిడిగా బొజ్జు పటేల్ కుటుంబం కలిసిపోయింది



## క్రీడా అభివృద్ధికి సహకారం

**ఎమ్మెల్యే కోవ లక్ష్మి**

**కొమురం భీం జిల్లా ప్రతినిధి మే 7 ప్రజా జ్యోతి** క్రీడా అభివృద్ధికి తన వంతుగా పూర్తి సహకారం ఉంటుందని ఆసిఫాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు ఇటీవల ఉత్తరకాండ రాష్ట్రంలో జరిగిన 38వ జాతీయస్థాయి సీనియర్ నెట్ బాల్ క్రీడా ప్రోటీలో ప్రతిబా కనబరిచిన కీర్తన దీప్తిలతో పాటు ఎస్ జి ఎఫ్ నేషనల్ జూనియర్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన సాయి దీక్ష అర్చన సంజనను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో క్రీడలకు ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు కార్యక్రమంలో నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్ డి వై ఎస్ ఓ రమాదేవి నాయకులు నిస్సార్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## కత్తులతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన ముగ్గురి అరెస్ట్

**ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు, విచా రణ**

**రోడ్లపై కత్తులతో ప్రదర్శనలు, బర్తడే లు చేస్తే కఠిన చర్యలు**

**ప్రజలకు భయభ్రాంతులను గు రి చేసేలా ఎలాంటి చర్యలైన చ ట్టం దృష్టిలో శిక్షార్హులే**

**రోడ్లపై, పబ్లిక్ స్థలాలలో మ ద్యం సేవించిన వారి పై కఠిన చర్యలు**

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో మే 7, (ప్రజా జ్యోతి)** కత్తులతో సోషల్ మీడియాలో ప్రజలను భయభ్రాంతులకు గు రిచేసెలా పోస్టులు పెట్టిన ము గ్గురుపై ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు అయినట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలి య చేశారు. వివరాలలో ఆది లాబాద్ టు టౌన్ పట్టణ పోలీ స్ స్టేషన్ పరిధిలోని తాటి గూ డ కు చెందిన రాహుల్ జందా డే, క్రాంతి నగర్ కు చెందిన స య్యద్ రిజ్వాన్, మహాలక్ష్మి వా డకు చెందిన తైవార్ ఖాన్ లు సోషల్ మీడియాలో కత్తులను పట్టుకొని ప్రజలను భయభ్రాం తులను గురి చేసేలా వీడియో లను పోస్ట్ చేసిన కారణంగా వీరిపై క్రైమ్ నెంబర్ 216/25 తో అండర్ సెక్షన్ 25(1)(%ఖు%) ఆర్మ్స్ యాక్ట్ నందు 351 (3) బిఎన్ఎస్, 67 ఐ టి యాక్ట్ తో కేసును నమోదు చేసినట్లు తె లిపారు. సబ్ డివిజనల్ పరి ధిలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, యువత కత్తులతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా సోషల్ మీడియాలో పోస్టులకు పెట్టిన వారిపై , రోడ్లపై పుట్టిన రోజు కార్యక్రమాలను నిర్వహిం చిన, అనధికారికంగా ఎలాంటి కార్యక్రమాలను కత్తులతో నిర్వ హించి నా వాటిని సోషల్ మీడి యాలో పోస్ట్ చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబ డతాయని హెచ్చరించారు. అ దేవిధంగా రోడ్లపై, పబ్లిక్ స్థలా లలో మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా భూ సమస్యలకు పరిష్కారం

మొదటి పేజీ తరువాయి...

జరుగుతుందని అన్నారు. పూర్తిగా ఉచిత ద రఖాస్తుల నమోదు ప్రక్రియ, ఆ న్ లైన్ వివరాలను యంత్రాం గమే సిద్ధం చేస్తుందని తెలిపా రు. ప్రభుత్వం తెలిపిన సూచ నల ప్రకారం గ్రామ రెవెన్యూ స భలను చేపట్టడం జరు గుతుం దన్నారు. రెవెన్యూ సదస్సుల లో ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా వేసవి తీవ్రత నేపథ్యంలో కావాల్సిన త్రాగు నీరు, టెంట్, చైర్స్ తదితర సౌ కర్యాలను కల్పించామని తెలి పారు. మండలంలో ఇంకా భూ సమస్యలు ఏమైనాఉన్నా రై తులు సంబంధిత గ్రామ రెవె న్యూ సదస్సుల ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాల ని, పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా చేపట్టిన ఈ గ్రామ సదస్సులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూ న్ నుండి జిల్లా వ్యాప్తంగా ప్రా రంభించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూ చించారు. అంతకుముందు అ ర్హులైన నిరుపేదలకు ఇందిర మ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా మరోక మారు జాబితాలను ప రిశీలించి రూపొందించాలని,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ని ర్మాణాలు అర్హులైన పేదలకు, పూరీస్ట్ పూర్ కు చెందేలా ఇం దిరమ్మ ఇళ్ల కమిటీ ద్వారా వ చ్చిన జాబితాలను క్షేత్ర స్థాయి లో పర్యవేక్షించి కుటుంబాల స్థితిగతులను పరిశీలించి పార దర్శకంగా జాబితాలను రూ పొందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదే శించారు.స్వయంగా జిల్లా పా లనాధికారి లబ్దిదారుల ఇంటిం టికీ వెళ్లి క్షుణ్ణంగా దరఖాస్తుల ను, చెక్ లిస్ట్ ను పరిశీలించా రు. ఈ



సందర్భంగా భోరజ్ మండలం గణేష్ పూర్ శివారు లో ఉన్న సర్వే నెంబర్ 1 లో గల కాస్తు, సాదాబైనమ లో పట్టా కొరకు వచ్చిన దరఖాస్తు లను, స్థలాన్ని పరిశీలించి, త హసీల్దార్ కు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ పర్యట నలో కలెక్టర్ వెంట రెవెన్యూ డి విజనల్ అధికారి వినోద్ కు మార్, ఎమ్మార్వో రాజ్ మోహ న్, రఘునాథ్ రావ్,ఏఈ,డిటి, తదితరులు ఉన్నారు.

## రైతులకు మార్కెట్లో పత్తి విత్తనాలు విక్రయానికి సిద్ధం

**జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి**

**ఆదిలాబాద్ బ్యూరో మే 7, (ప్రజా జ్యోతి)** ఖరీఫ్ సీజన్ కు గాను రైతులు విత్తే పత్తి విత్తనాలు ఆదిలాబా ద్ జిల్లాలో సరిపడా సిద్ధంగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా రై తులకు బుధవారం నాడు ఆ దిలాబాద్ జిల్లాలో 203 విత్త న దుకాణాలలో 703653 పత్తి విత్తన సంచులు వివిధ కంపెనీ లకి చెందిన హైబ్రిడ్స్ అన్నిమం డలాలలో అందుబాటులో ఉ న్నాయని, రైతులు సమీప డీల ర్ వద్ద విధిగా రసీదు పొంది వి త్తనాలను కొనుగోలు చే యాల ని విన్నవించారు.రసీదువిత్తన సంచి పంటకాలం పూర్తిఅయ్యే వరకు భద్రపర్చ గలరని విన్న వించారు.

**ఆదిలాబాద్ బ్యూరో మే 7, (ప్రజా జ్యోతి)** సో హత్య కేసులో ఇద్దరు నింది తులకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కె. ప్రభాకర్ రావు యా వజ్జీవ కారా గారా శిక్ష విధించి నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహా జాన్ తెలిపారు.తేదీ 04- 01- 2022 న జైనథ్ మండలం వై ఆర్ కె కన్స్ట్రక్షన్ ఏరియా వద్ద జరిగిన హత్య కేసులో బుధవా రం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు ముద్దాయిలు ఇద్దరికీ యావజ్జీవ కఠిన కారా గార శిక్ష, ఇద్దరికీ చెరో రూ 400 0 (వేలు) చొప్పున జరిమానా విధించడం జరిగిందని ఆదిలా బాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్ తెలిపారు.ఎ1) షేక్ అస్లాం ఆదిలాబాద్ లోని బంగారిగూడ, ఎ2) కోకాటి వి జయ్ బంగారి గూడ, వీరిద్దరూ కలిసి తమ మిత్రుడైన ఇందూ ర్ గజానంద్ న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆదిలాబాద్ కు చెందిన వ్యక్తి ని నమ్మించి తన కున్న హీరో హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ ఎలాగైనా దొం గతనం చేయాలని కుట్రతో ఆ దిలాబాద్ నుండి పథకం ప్రకా రం జైనత్ వైపు చాందా మీదు గా తీసుకొని వెళ్ళారు. డబ్బు లు కావాలని ఉద్దేశంతో ఇం దూర్ గజానంద్ ను కత్తితో గొం తు కోసి జైనథ్ శివారులోని వై ఆర్ కె కన్స్ట్రక్షన్ ఏరియా వద్ద మృతదేహాన్ని పడేసి మృతు డైన గజానంద్ మోటార్ సైకిల్ దొంగతనం చేసి పారిపోయినా రు. అదే రోజు విషయం తెలు సుకున్న ఎస్సై కే జగదీష్ గౌడ్ స్థానిక సర్పంచ్ నుండి దరఖా స్తు తీసుకుని క్రైమ్ నెంబర్ 5/22 అండర్ సెక్షన్ 302, 382, 394, 201 %తీ/ష% 24 ఐపి సి కింద కేసు నమోదు చేసి వి చారించారు. ఎస్సై బి పెర్సెస్, సీఐకే మల్లేష్ సహకరించక కే నరేష్ కుమార్ సిఐ నిందితు లను విచారించి కోర్టులో చార్జి షీటు దాఖలు చేశారు. స్థానిక జిల్లా కోర్టు లో కోర్టు డ్యూటీ అధికారి జమీర్ 25 మంది సా క్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా ప్రభుత్వ న్యాయవాది పిపి మే కల మధుకర్, రహీంలు సాక్షు లను విచారించి నేరం రుజువు చేయగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కె ప్రభాకర్ రావు ఇద్దరు నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, జరిమానా వి ధించడం జరిగిందని తెలిపా రు. కేసు లో సాక్షులను విచా రించి నేరం రుజువు చేయడం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ అభినందించారు.



## జిల్లా పరిశ్రమల కేంద్రంలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే7 ,( ప్రజాజ్యోతి).** కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పారిశ్రామిక రంగాల పనితీరును మెరుగుపరిచేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రంలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సంస్థ జిల్లాకు మేనేజర్ ఈడి సిఅసిస్టెంట్ మేనేజర్ ఈడిసి పోస్టులను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇట్టి పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు మే, 10వ తేదీని చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. అభ్యర్థులు %షుషు.అఱఎంఎవ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ ను సంప్రదించాలని, ఇతర వివరాలకు జిల్లా మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం రూమ్ నెంబర్ ఎఫ్-5, కలెక్టరేట్ లో సంప్రదించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో సూచించారు.




## చట్టాలపై రైతులతో అవగాహన సదస్సు

**లక్ష్మణ చాంద, మే 7 (ప్రజా జ్యోతి)** మండలంలోని వడ్యాల్ గ్రామంలో స్థానిక రైతు వేదికలో చట్టాలపై రైతులకు బుధవారం రోజున సీనియర్ సివిల్ జడ్జ్ జి. రాధిక అవగాహన కార్యక్రమ సదస్సును నిర్వహించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతు రైతులు చట్టాలపై విధులను, వాటి హక్కులను తెలుసు కోవాలని సూచించారు. న్యాయ వ్యవస్థలో ఉన్న పలు చట్టాలను రైతులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జానకి, ఎంపీడీవో రాధా రాథోడ్, ఎస్సై సుప్రియ, న్యాయవాదులు లింగ గౌడ్, రమనా గౌడ్ నాయకులు అట్ల రాంరెడ్డి, నరేష్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.




## టీపీసీసీ పరిశీలకుల ఆధ్వర్యంలో రాజ్యంగ పరిరక్షణ ర్యాలీ

**ఆదిలాబాద్ బ్యూరో మే 7, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం అనంతరం హాజరై న అతిథులు నేతలంతా కలిసి పట్టణంలో రాజ్యంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. దేశం లోని మన రాజ్యాంగ సంస్థల ను బలహీనపరచడానికి చేస్తు న్న ప్రయత్నాన్ని తిప్పి కొట్టాల ని నేతలు పిలుపునిచ్చారు. మతతత్వ విభజన ప్రతీకార రాజకీయాల నుండి ప్రజల దృ ష్టిని మళ్లించడానికి మోడీ ప్ర భుత్వం ఏమైనా చేస్తుందని, దానిని కాంగ్రెస్ శ్రేణులు సమ ర్థవంతంగా ఎదుర్కోవాలన్నా రు. రాజ్యంగ పరిరక్షణకై జై బాపు జై భీం జై సంవిధాన్ ర్యా లీ చేపట్టారు. కార్యక్రమం పట్ల నేతలు అవగాహన కల్పించా రు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, ఏఐ సీసీ సభ్యులు నరేష్ జాదవ్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూ పెల్లి శ్రీధర్,పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్,ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రంగినేని శాంతన్ రావు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ గౌడ్, ఉప అధ్యక్షులు అర్ఫత్ ఖాన్,తాజా మాజీ మావల ఎంపీపీ దర్శనాల ఏవన్,కాంగ్రెస్ పార్టీ బేలా మండల అధ్యక్షులు ఫైజల్లా ఖాన్,బేలా మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ గుండావార్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్,షేక్ ఇమ్రాన్, జాఫర్ అహ్మద్,తాజా మాజీ కో ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్,నాయకులు కందుల సుకేందర్,రాజా లింగన్న, మహిళా నాయకురాలు శ్రీలేఖ ఆదివాసీ, లత, ఉయిక ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**ఆదిలాబాద్ బ్యూరో మే 7, (ప్రజా జ్యోతి)** గుడిహత్నూరు మండలం శం భు గూడ లో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం బాషా సాంస్కృతిక శాఖ , ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం సంయుక్త ఆద్వర్యంలో ఆదివా సి కళల పరిరక్షణ లో భాగంగా గుస్సాడి కార్యశాల ముగింపు ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిం చే విధంగా సంస్కృతి కార్యక్ర మాలను తమ కళలను కళా కారులు ఆకట్టుకునేలా ప్రద ర్శించారని , తమ సంప్రదాయా లను తమ వరకే పరిమితం కాకుండా భావితరాలకు అందించాలని, వారు కూడా కళ రంగం లో రాణించాలని ఆన్నారు. ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలను దేశవ్యాప్తంగా ప్రచారం వారి సంస్కృతి, సంప్రదాయాలు మన దేశపు వైవిధ్యానికి ఒక అపురూపమైన భాగం. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను దేశవ్యాప్తంగా చాటేందుకు ప్రదర్శనలు పండుగలు ఆదివాసీ కళలు, నృత్యాలు, సంగీతం, ఇతర సాంప్రదాయాలను ప్రదర్శనలు పండుగలలో ప్రదర్శించడం ద్వారా దేశ నలుమూలల వారి పేరు ప్రఖ్యాతలు ఘడిస్తున్నారని తెలిపారు గుస్సాడీ నృత్యానికి వన్నె తెచ్చిన కనకరాజు పద్మశ్రీ అవార్డు అందుకున్నారని, ఆయన బాటలో యువత నడవాలని పిలుపునిచ్చారు. అలాగే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని , సమ్మర్ క్యాంపులో పాల్గొనాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల వారి కళ లను ప్రదర్శించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ విద్యార్థులను, వివిధ రంగాల కళాకారులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో %ఎజూతీశీ% , ఇన్చార్జి %ఎతీశీ%, ఎంపిడిఓ, కుంరం నాగరావ్ పటేల్ కాత్లె భీమ్రావు మహజాన్ కాత్లె భరత్ సార్ మేడి గంగారం పటేల్ శంభు %ఇ% సర్పంచ్ మర్సోకల తిరుపతి బిర్ధ్ గోండు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చిత్రపటాలకు నేతల పాలాభిషేకం





**ఆదిలాబాద్ బ్యూరో మే 7, (ప్రజా జ్యోతి)** ఏఐసీసీ అధినేత రాహుల్ గాం ధీ సూచనల మేరకు రాష్ట్రంలో కులగణన చేపట్టిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇతరరాష్ట్రా లతో పాటు దేశానికే ఆదర్శం గా నిలిచిందని టీపీసీసీ ఉపా ధ్యక్షులు, ఉర్దూ అకాడమీ చై ర్మన్ తాహెర్ బిన్ హందన్ , టీపీసీసీ కార్యదర్శి చిట్ల సత్య నారాయణ , ఆదిలాబాద్ కాం గ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కం ది శ్రీనివాస రెడ్డి అన్నారు. బు ధవారం ఆదిలాబాద్ పట్టణం లోని తరంగిణి ఫంక్షన్ హాల్లో జరిగిన నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశం అనంతరం హాల్ ఆవరణలో ఏఐసీసీ అధి నేత రాహుల్ గాంధీ చిత్ర పటా నికి పాలాభిషేకం చేశారు. కేం ద్రం జనగణన చేపట్టాలని నిర్ణ యం తీసుకోవడం వెనుక రా హుల్ గాంధీ ప్రయత్నం ఉంద న్నారు. ఆయన ఒత్తిడి మేరకే కేద్రంలోని బీజేపీ ప్రభుత్వం జనగణన కు ముందుకు వ చ్చిందన్నారు. ఇది కాంగ్రెస్ పా ర్టీ సాధించిన విజయ మన్నా రు. అనంతరం రాష్ట్రం లో సీ యం రేవంత్ రెడ్డి నేతృత్వం లో కులగణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణకు ఆమోదం , ప్రతష్టాత్మకంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేపడుతున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి,డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, ఏఐసీసీ సభ్యులు నరేష్ జాదవ్,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్,పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్,ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రంగినేని శాంతన్ రావు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ గౌడ్, ఉప అధ్యక్షులు అర్ఫత్ ఖాన్,తాజా మాజీ మావల ఎంపీపీ దర్శనాల ఏవన్,కాంగ్రెస్ పార్టీ బేలా మండల అధ్యక్షులు ఫైజల్లా ఖాన్,బేలా మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ గుండావార్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్,షేక్ ఇమ్రాన్, జాఫర్ అహ్మద్,తాజా మాజీ కో ఆప్షన్ మెంబర్ ఇజ్జగిరి సంజయ్,నాయకులు కందుల సుకేందర్,రాజా లింగన్న, మహిళా నాయకురాలు శ్రీలేఖ ఆదివాసీ, లత, ఉయిక ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# రాగూర్ స్టేడియంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ

**రామకృష్ణాపూర్, మే07 (ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని రాగూర్ స్టేడియంలో ఈనెల 10, 11 న ఆర్ఆర్ మెమోరియల్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. బుధవారం టోర్నమెంట్ కు సంబంధించిన పోస్టర్లను క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు, పట్టణ ఎస్సై జి రాజశేఖర్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. క్రీడల పట్ల ఆసక్తి కనబరిచే వారికి తమ వంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసుధ హాస్పిటల్ డైరెక్టర్ ప్రశాంత్, గాండ్ల సమ్మయ్య, పల్లె రాజు,మిట్టపల్లి శ్రీనివాస్, ఈశ్వర చారి, శివ, బెల్లం శ్రీనివాస్, దుబ్బ శ్రీనివాస్, గుంటి కుమార్, కంబాల కుమార్, మల్లెత్తుల రాజేశం, రంజిత్, నాగులు, చందు తదితరులు పాల్గొన్నారు.



# ఐటీడీఏ ద్వారా డోక్రా క్రాఫ్ట్ తయారు చేసిన వస్తువుల కొనుగోలు



### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త

**ఆదిలాబాద్ బ్యూరో మే7, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని డోక్రా క్రాఫ్ట్ (ఇత్తడిబొమ్మల తయారీదారుల) కళాకారుల యొక్క కళాఖండాలను (ఇత్త డి బొమ్మలు) ఐటిడిఎ ద్వారా కొనుగోలు చేస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా తెలిపారు. ఉమ్మడి అదిలాబా ద్ జిల్లాలోని 'డోక్రా క్రాఫ్ట్'(ఇత్తడి బొమ్మల తయారీదారులు ) క ళాకారుల కళాఖండాలను (ఇ త్తడి బొమ్మలు)తుది మెరుగు లు దిద్ది అందుకు కావలసిన యంత్రాలను, టోల్ కిట్లను పం పిణీ చేశారు. ఇటీవల వారి కళాఖండాలను మార్కెటింగ్ చేసే క్రమంలో ' ఫిక్కి ఫ్లూ' అనే సంస్థ ద్వారా ఒప్పందం కుదు ర్చుకునే సమయంలో కళాకా రులు వారి కళాఖండాలు తుది మెరుగులు దిద్దడాని కి కొన్ని ర కాల టూల్ కిట్లు యంత్రాలు, బ్రష్ లు అవసరమవుతాయ ని తెలుప గానే వెంటనే ప్రాజె క్టు అధికారి ఖుష్బూ గుప్త స్పందించి ఈ యొక్క టూల్ కిట్లను ఐటిడిఎ ద్వారా ఉచి తంగా వారికి అందజేశారు. వీటిలో మీ జీవనోపాధి మెరు గుపరుస్తుందని ఆశిస్తు న్నామ న్నారు. తయారుచేసిన వస్తు వులను ఐటీడీఏ ద్వారా కొను గోలు చేస్తామన్నారు.

## న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే7 (ప్రజాజ్యోతి).** జిల్లాలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలాల వారిగా నిరక్షరాస్యుల వివరాలను సేకరించి, వారందరికీ కనీస విద్యను అందించేలా చర్యలు తీసుకోవా లన్నారు. ఇందుకోసం బాసర మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సహాయంతో నిరక్షరాస్యులను గుర్తించి వారికి విద్య నేర్పేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, అలాగే మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంఈవో, ఇతర అధికారులతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందించా లన్నారు. విద్యా సేవకులుగా స్వచ్ఛందంగా పనిచేసేందుకు చదువుకున్న యువత, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ముందుకు రావాలంటూ అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. బడి మానేసిన వారిని గుర్తించి ఓపెన్ పాఠశాలల్లో చేర్చాలని, చదువురాని వారికి పెద్దల విద్య ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో డీఈవో పి. రామారావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరుశురాం, డిఆర్డిఓ విజయలక్ష్మి, అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి తిరుపతి రావు, మెప్మా పిడి సుభాష్, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, లింబాద్రి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము

### కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే7 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని, పలు మండలాల్లో ఆక్రమణకు గురైన కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను గుర్తిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు నాలుగు మండలాల్లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని కబ్జా చేసిన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత ఆరు నెలలుగా జిల్లాలోని వివిధ మండలాల్లో నిర్వహిస్తున్న ఆక్రమణల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఈ భూములు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. నిర్మల్ గ్రామీణ మండలంలో 35.03 ఎకరాలు (రూ.5.77 కోట్లు), భైంసా మండలంలో 18.31 ఎకరాలు (రూ.2.07 కోట్లు), నర్సాపూర్(జి) మండలంలో 16 ఎకరాలు (రూ.2.04 కోట్లు), లోకేశ్వరం మండలంలో 12.25 ఎకరాలు (రూ.1.34 కోట్లు) మొత్తం 82 ఎకరాలలు అన్యాక్రాంతం అయిన కోట్లాది విలువైన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఆక్రమణదారులపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ప్రభుత్వ భూముల ఆక్రమణల గుర్తింపు ప్రక్రియ పలు మండలాలోని 260 ఎకరాలలో కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ రెవెన్యూ, అటవీ భూములు, చెరువు శిఖం భూములు, సాగునీటి ప్రాజెక్టుల కాలువలు తదితర భూములను అక్రమంగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగిస్తామని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## హత్య కేసులో ఇద్దరు నిందితులకు

# యావజ్జీవ కారాగార శిక్ష

### శిక్ష విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు

### జైనథ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు, విచారణ, శిక్ష

### నేరస్తులకు శిక్షలు పడడంలో తమ వంతు పాత్ర పోషించిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**ఆదిలాబాద్ బ్యూరో మే 7, (ప్రజా జ్యోతి)** సో హత్య కేసులో ఇద్దరు నిందితులకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కె. ప్రభాకర్ రావు యా వజ్జీవ కారా గారా శిక్ష విధించి నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహా జాన్ తెలిపారు.తేదీ 04- 01- 2022 న జైనథ్ మండలం వై ఆర్ కె కన్స్ట్రక్షన్ ఏరియా వద్ద జరిగిన హత్య కేసులో బుధవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు ముద్దాయిలు ఇద్దరికీ యావజ్జీవ కఠిన కారా గార శిక్ష, ఇద్దరికీ చెరో రూ 400 0 (వేలు) చొప్పున జరిమానా విధించడం జరిగిందని ఆదిలా బాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్ తెలిపారు.ఎ1) షేక్ అస్లాం ఆదిలాబాద్ లోని బంగారిగూడ, ఎ2) కోకాటి వి జయ్ బంగారి గూడ, వీరిద్దరూ కలిసి తమ మిత్రుడైన ఇందూ ర్ గజానంద్ న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆదిలాబాద్ కు చెందిన వ్యక్తి ని నమ్మించి తన కున్న హీరో హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ ఎలాగైనా దొం గతనం చేయాలని కుట్రతో ఆ దిలాబాద్ నుండి పథకం ప్రకా రం జైనత్ వైపు చాందా మీదు గా తీసుకొని వెళ్ళారు. డబ్బు లు కావాలని ఉద్దేశంతో ఇం దూర్ గజానంద్ ను కత్తితో గొం తు కోసి జైనథ్ శివారులోని వై ఆర్ కె కన్స్ట్రక్షన్ ఏరియా వద్ద మృతదేహాన్ని పడేసి మృతు డైన గజానంద్ మోటార్ సైకిల్ దొంగతనం చేసి పారిపోయినా రు. అదే రోజు విషయం తెలు సుకున్న ఎస్సై కే జగదీష్ గౌడ్ స్థానిక సర్పంచ్ నుండి దరఖా స్తు తీసుకుని క్రైమ్ నెంబర్ 5/22 అండర్ సెక్షన్ 302, 382, 394, 201 %తీ/ష% 24 ఐపిసి కింద కేసు నమోదు చేసి వి చారించారు. ఎస్సై బి పెర్సెస్, సీఐకే మల్లేష్ సహకరించక కే నరేష్ కుమార్ సిఐ నిందితు లను విచారించి కోర్టులో చార్జి షీటు దాఖలు చేశారు. స్థానిక జిల్లా కోర్టు లో కోర్టు డ్యూటీ అధికారి జమీర్ 25 మంది సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా ప్రభుత్వ న్యాయవాది పిపి మే కల మధుకర్, రహీంలు సాక్షు లను విచారించి నేరం రుజువు చేయగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కె ప్రభాకర్ రావు ఇద్దరు నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, జరిమానా విధించడం జరిగిందని తెలిపా రు. కేసు లో సాక్షులను విచా రించి నేరం రుజువు చేయడం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ అభినందించారు.



## కొలువుదీరిన కాల్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పాలకవర్గం

### ఆలయ అధ్యక్షునిగా మహేందర్ ప్రమాణస్వీకారం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే7 (ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లా లోని దిలావర్పూర్ మండలం కాల్వ గ్రామంలో గల ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పాలకవర్గం బుధవారం కొలువు దీరింది. ఆలయ అధ్యక్షునిగా మహేందర్, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. దేవాదాయ శాఖ అధికారులు కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకబడిన పాలకవర్గ మండలి సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు కృషి చేయాలని, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చిన్ను, నాయకులు దేవేందర్ రెడ్డి, అనిల్, కృష్ణ , కాల్వ మాజీ సర్పంచ్, ఆలయ ఈవో భూమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరైన గజానంద్ నాయక్

**నార్నూర్ మే 07(ప్రజా జ్యోతి)** నార్నూర్ గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ మెంబర్ చౌహన్ రాజు కుమార్తె వివాహ వేడుకకు లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందజేశారు. వేడుకలో జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, మాజీ జడ్పీటీసీలు హేమలత బ్రీజులాల్, పుష్కర్ జ్ఞానోబా, పంచాయతీ రాజ్ %ఐజు% ధర్మేందర్ ఆడే,%ూాజూ% ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, మాజీ ఉప సర్పంచ్ మహేందర్ చౌహన్, బాలాజీ కాంబ్లె కాంతారావు దుర్గే, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ ఆడే, పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్, %ూవీజ% డైరెక్టర్ కైలాష్ జాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవరావ్, బీజేపీ మండల అధ్యక్షుడు భిక్షపతి,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, రాథోడ్ దత్తరాం, హరిచంద్ టీచర్, డాక్టర్ నారాయణ, చౌహన్ ప్రకాష్, దేవక బాయి, చౌహన్ నరేష్, శేషరావ్ చౌహన్,బాలాజీ జాదవ్, భీక్కు చౌహన్, ఫాకిరా నాయక్, అనిల్ నాయక్, మోడల్ స్కూల్ మాజీ చైర్మన్ రాథోడ్ సుభాష్, హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ సుల్తాన్ ఖాన్, టౌన్ ప్రెసిడెంట్ ఫెరోజ్ ఖాన్, డాక్టర్ సత్తార్,అమరేందర్ రాథోడ్, ధర్మ రక్షిత్ మరియు కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు.